ప్రజలకు, పాఠకులకు,
శ్రేయోభిలాషులకు,
అధికారులకు, ప్రజాప్రతినిధులకు

మకర సంక్రాంతి

శుభాకాంక్షలు

సూర్యదినపత్రిక

కరీంనగర్ యూనిట్ కార్యాలయం



కరీంనగర్



సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

సోమవారం 15 జనవరి 2024 8 పేజీలు

## కాంగ్రెస్‌ను కూల్చేందుకు

# కేసీఆర్ కుట్ర

- ఎంపీ ఎన్నికల తరువాత ఎప్పుడైనా కూలే ప్రమాదం
- కాంగ్రెస్‌లో కేసీఆర్ కోవర్టులున్నారు
- గత ఎన్నికల్లోనూ వాళ్లకు పెద్ద ఎత్తున నిధులిచ్చారు
- బీఆర్ఎస్ కూల్చే పార్టీ బీజేపీ నిర్మించే పార్టీ



• బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. కాంగ్రెస్ లో కేసీఆర్ కు కోవర్టులు న్నారని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారని ఆరోపించారు. ఆదివారం కరీంనగర్ ఎంపీ కార్యా లయంలో బండి సంజయ్ సమక్షంలో మానకొం డురు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్,

(మిగతా 2లో)

## రాముడి కటౌట్లు పెట్టుకుని

# బిజేపి ఓట్లు అడుగుతున్నారు



- వైఫల్యం చెందిన ఎంపీలలో బండిసంజయ్ నంబర్ వన్
- ప్రభుత్వాన్ని కూలగొట్టే ధైర్యం బిఆర్ఎస్‌కి లేదు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాముడి కటౌట్లు పెట్టుకుని బిజేపి ఓట్లు అడుగుతున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజేపి ,బిఅర్ఎస్ ఒక్కటే అంటే నమ్మలేదు. బిఅర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొడు తుంది అని మాట్లడడం నిదర్శనం కాదా అని అన్నారు.ప్రభుత్వాన్ని కూలగొట్టే ధైర్యం బిఅర్ఎస్ కి లేదు.కాంగ్రెస్ ఎమ్మెల్యే లని

(మిగతా 2లో)

## మోడి పాలనలో

# భారతదేశం ఆర్థిక తిరోగమనం

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



మోడీ పాలనలో భారత దేశం ఆర్థిక తిరోగమనం అవుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో భారత్ జోడో న్యాయ యాత్ర స్టిక్కర్ ఆవిష్కరించి వాహనానికి స్వయంగా అతికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేదవాడి బ్యాంకు ఖాతా లో 15 లక్షలు వేస్తామని చెప్పి పది హెను రూపాయలు కూడా జమ చేయలేదన్నారు. విదేశాల్లోని నల్లదనం తీసుకు వస్తామని చెప్పి మోడి అధికారం లోకి వచ్చిన తర్వాత నల్లధనాన్ని తీసుకు రాలేకపోయారని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగటానికి మోడీ విధానాలే కారణం అని విమర్శించారు..దశాబ్ద కాలం క్రితం పెట్రోల్, డీసెల్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 105 డాలర్లు ఉన్నప్పుడు లీటర్ కు డీసెల్ రు.55, పెట్రోల్ రు.70 ఉన్నదని, నేడు బ్యారెల్ క్రూడాయిల్ ధర 80 డాలర్లు ఉంటే డీజిల్ ధర రు.100 పెట్రోల్ రు.110 ఉన్నదని అన్నారు.సిలిండర్ ధర 400 నుండి 1200 లకు పెంచి, (మిగతా 2లో)

# ఊరంతా సంక్రాంతి శోభ..!!



- ఆకర్షించే లోగిల్లు.. మురిపించే గొబ్బెమ్మలు
- ఆకట్టుకునే రంగవల్లులు. భోగి మంటలు, గంగిరెద్దులు
- భోగి పళ్ళు, హరిదాసుల కీర్తనలు
- ప్రత్యేకతల కలబోత సంక్రాంతి పండుగ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

2లో





# కాంగ్రెస్‌ను కూల్చేందుకు కేసీఆర్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంజయ్ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కనుమ పండగ మీ ఇంట సుఖ సంతోషాలను, సిరిసంపదలను నింపాలని అమ్మవారిని వేడుకుంటున్నానని తెలిపారు. యాదాద్రి అక్షింతలు పంచితే అధికారంలోకి వచ్చేవాళ్లమని కేటీఆర్ అంటున్నడు.. పంచొద్దని ఎవరు వద్దన్నరు? ఎవరైనా పంచకుండా ఆయనను ఆపారా? అయినా బీఆర్ఎస్ నేతలు కూల్చేటోళ్లు. అధికారంలో ఉన్నన్నాళ్లు కూల్చినోళ్లే కానీ మేం నిర్మించేటోళ్లం భద్రాద్రి రామాలయానికి తలంబ్రాలు కూడా తీసుకురానోడు. ఎములాడ రాజన్నకు, కొండగట్టుకు, ధర్మపురి ఆలయాలకు డబ్బులు ఇస్తానని మోసం చేసినోడు కేసీఆర్.. మీకు బీజేపీని గురించి, హిందువుల గురించి మాట్లాడే అర్హతే లేదని అన్నారు.ప్రజలు కేసీఆర్ ను మర్చిపోయారు. బయటకు వస్తే పట్టించుకు నేదెవరు? ఆయన లోపల ఉన్నా.. బయట ఉన్నా తేడా ఏముంది? బీఆర్ఎస్ జాతీయ పార్టీనా? ప్రాంతీయ పార్టీనా? స్పష్టత లేదు%ా% జాతీయ పార్టీ అన్నోళ్లు.. ఏ రాష్ట్రంలో ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నారో సమాధానం చెప్పాలి. తెలంగాణలోనే క్యాండిడేట్లకు దిక్కులేదు.. ఇగ దేశంలో యాడ దొరుకుతరు? అని అన్నారు. కాంగ్రెస్ నుండి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడా నికి కేసీఆర్ స్కెచ్ వేస్తున్నడు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారు. కాంగ్రెస్ లో కేసీఆర్ కోవర్టులున్నారు. వాళ్లతో బేరసారాలు చేస్తున్నరు. గత ఎన్నికల్లో వాళ్లకు పెద్ద ఎత్తున పైసలిచ్చిండు.. మందికి పుట్టినోళ్లు కూడా తన పిల్లలే అనుకునే బాపతు. కేసీఆర్ కుట్రలు, కుతంత్రాలవల్ల పార్లమెంట్ ఎన్నికల తరువాత ఏదైనా జరగొచ్చు ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసి ఆ బదనాంను బీజేపీపైకి నెట్టివేసినా ఆశ్చర్యం లేదని అన్నారు.బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్నది కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. చాలా మంది కాంగ్రెస్ నేతలను చూస్తే జాలేస్తుంది. వాళ్ల ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తుంటే గమనించడం లేదు.. రాష్ట్ర ప్రజల బతుకులను సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ ను పూర్తిగా బొందపెట్టేదాకా విశ్రమించబోం. ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని అన్నారు.సాధు సంతువులు సూచించిన మంచి ముహూర్తం ప్రకారమే గ్రుహ ప్రవేశం చేస్తారే తప్ప దీనిపై రాజకీయాలు చేయడం సరికాదు. అయోధ్య రామ మందిరం రాజకీయాలకు అతీతంగా జరిగే కార్యక్రమం. ప్రపంచమంతా ఎదురు చూస్తోంది. దీనిపై రగడ ఎందుకు? అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రామ మందిర నిర్మాణానికి అనుకూలమా? వ్యతిరేకమా? సమాధానం చెప్పాలని అన్నారు.ఒకనాడు కాంగ్రెసోళ్లు అయోధ్యలోనే రాముడు పుట్టారనడానికి ఆధారాలేమిటని ఎద్దేవా చేశారు.. వాళ్లను నేను అడిగేదొక్కటే.. మీరు మీ అమ్మ కడుపులోనే పుట్టరనడానికి ఆధారాలేమిటి?... అక్కడున్న డాక్టర్లు, నర్సులు చెబితేనే కదా మీకు తెలిసింది అని అన్నారు.

# ఆకర్షించే లోగిల్లు.. మురిపించే గొబ్బెమ్మలు



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

హిందువుల పండుగలలో సంక్రాంతి మాత్రమే సౌరా గమనాన్ని అనుసరించి వస్తుంది. సంక్రాంతి ప్రతి ఏడాది 13 లేక 14 తేదీన వస్తుంది. మిగిలిన పండుగలన్నీ భారతీయ సాంప్రదాయం ప్రకారం చంద్రమానాన్ని అనుసరించి వస్తాయి. తెలుగువారు ముద్దుగా పిలుచుకునే పెద్ద పండుగ సంక్రాంతి పండుగ ఆదివారము 14న భోగి..15 న సంక్రాంతి..16న కనుమ పండుగలను రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకోనున్నారు. ఈరోజు సూర్యుడు మకర రాశి నందు ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రమణం జరిగింది దీంతో మకర సంక్రాంతి అనే పేరు వచ్చింది. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు అతిపెద్ద ప్రాధాన్యత కలిగి జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ. ఈ సంక్రాంతి పండుగను తెలుగువారు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు అగ్నికి భోగిమంటలతో, జలానికి తర్పానాలతో, వాయువుకు పతంగులతో, భూమాతకు రంగవల్లులతో, ఆకాశానికి పొంగలి తో, ఇంటిల్లిపాది పాల్గొని ప్రకృతికి, పంచభూతాలకు సాంప్రదాయబద్ధంగా మనమందరం సమర్పించే కృతజ్ఞతలు సంక్రాంతి పండుగ అని పెద్ద లు చెబుతుంటారు.

**కళకళలాడే లోగిళ్ళు.**

సంక్రాంతి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది ఇంటి ముందు రంగవల్లులు, ఆకాశాన గాలిపటాలు, భోగి పళ్ళ సందడి, మిఠాయిల తీయదనం, హరిదాసు పాటలు, బసవన్న ఆటలతో లోగిళ్లన్నీ కళకళలాడుతూ ప్రత్యేకంగా విశిష్టత కలిగి ఉంటాయి. వీటన్నింటికంటే శుభ సూచకంగా భావించే ఇంటి ముందర శాస్త్రీయంగా ఆవు మూత్రం తో అలుకు చల్లి ఇంటి ముందర రంగవల్లులు పరిచిన లోగిళ్లలో కే లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుందని, ఆ లోగిల్లే సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో కలకలలా డుతూ వెల్లి విరుస్తాయని గట్టినమ్మకం, అందుకని ప్రతి ఇంటి ముందర ఉదయమే లేచి మహిళా మణులు, యువతులు తలంటు స్నానాలు చేసి రంగవల్లులు పరచిన తర్వాతే దైవ దర్శనాలు, వ్రతాలు, పూజలు నిర్వహిస్తారు.

**తరతరాలుగా.**

తరతరాలుగా తెలుగు వారు ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారని అన్ని పురాణాల్లో ప్రస్తావన కనిపిస్తుంది, ప్రకృతి అనుసంధానంగా రైతు కుటుంబాలు సౌభాగ్యాన్ని వెల్లివిరిసేలా పర్వదినం ప్రతీకగా మహిళలు రంగవల్లులు పరచి అలంకరించి , ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసిన గౌరమ్మ లను పొందుపరచి నవధాన్యాలు, రేగుపళ్ళు, నువ్వులు, పసుపు కుంకుమ,వివిధ రకాల పూలు, పండ్లను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష్మీ దేవత ను అపూర్వంగా స్వాగతిస్తారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో ఏ వీధిలో చూసినా ఉట్టి పడే విధంగా మంత్ర ముగ్ధులను చేసే మనోహరమైన రంగవల్లులను పరచి ఆనందంగా గడిపారు, డు డు బసవన్న ల ఆటలతో గంగిరెద్దుల ను ఆడిస్తూ, హరిదాసుల కీర్తనలు వేషధారణతో ఇంటిల్లిపాదినీ ఆనందోత్సవాలతో నింపారు, రైతులు పశువులకు స్నానాలు చేపించి, తమ పంట పొలాల్లో భోగి పులగం చల్లి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ముత్తైదువులకు ప్రత్యేకం.**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముత్తైదువులు ప్రత్యేకంగా సంక్రాంతి నోములు నోమి ఇరుగుపొరుగు వారికి వా యినంగా నోములు ఇచ్చిపుచ్చు కుంటారు, తెలుగు రాష్ట్రాల్లో భారతీయ హిందువులందరికీ ఇంటి ముందర పరిచే రంగవల్లులు లక్ష్మీ దేవత కు స్వాగతం పలకడానికి అలంకరించడం మన సాంప్రదాయం, ఇంటి ముందర ముగ్గులు వేయడం తో కళాపోషణ పెంపొందుతూ, జ్ఞాపక శక్తి పెరుగుతూ,ఆరోగ్యానికి దోహద పడతాయని పెద్దల అభిప్రాయ%శీ%, ముగ్గులు వేసే పిండి, మరియు గౌరమ్మ లకు సమర్పించే పండ్లు, నవధాన్యాలను పక్షులు, చీమలు ఆహారంగా తీసుకుంటాయని తద్వారా పుణ్యం లభిస్తుందని చెబుతుంటారు అదే కాకుండా ముగ్గులు వేయడం వల్ల పిండిలో కాల్షియం ఉండడంతో క్రిమికీటకాలు నశింప బడతాయి అంటారు, యువతులు నేటి కంప్యూటర్ యుగంలో సైతం మంత్ర ముగ్ధులను చేసే రంగవల్లులను పరిచి సాంప్రదాయాన్ని కొనసాగించడం విశేషం.

# యువత క్రీడల్లో రాణించాలి



**సూర్య కోనరావుపేట**

యువత క్రీడల్లో రాణించాలని కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు అన్నారు. మండలంలోని వట్టిమల్లలో సంక్రాంతి పండుగ సందర్భంగా పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తున్న గ్రామ యువకుల సహకారంతో నగేష్,గంగారాం,సంపత్ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలను ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు.గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించిన పోలీస్ ఉద్యోగులను అభినందించారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో,చదువులో రాణించాలని అన్నారు.ఈ పోటీల్లో 12 జట్లు పాల్గొనగా మామిడిపల్లి జట్టు విన్నర్ గా, వట్టిమల్ల జట్టు రన్నర్ గా నిలిచాయి. గెలుపొందిన జట్లకు స్థానిక సర్పంచ్ కొమ్ము స్వప్న దేవరాజు తో కలిసి ట్రోఫీలను, నగదు బహుమతులు ఎస్సై అందజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్,ఆలయ చైర్మన్ గుండా వెంకటేష్ గౌడ్, వడ్నాల శ్రీజన్, లక్కం విజయ్,వంశీకృష్ణ,గండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోడి పాలనలో భారత దేశం ఆర్థిక తిరోగమనం

(మొదటి పేజీ తరువాయి)

సామాన్యుడి పై భారం మోపుతున్నారు. పెద్దనొట్ల రద్దు తో నల్లదనం వెలికి తీస్తామని చెప్పి విఫలం చెందారు. కాంగ్రెస్ పాలనలో అవినీతిని రూపు మాపెందుకు సమాచార హక్కు చట్టం తీసుకు వచ్చాం..ప్రతి పేదవాడికి పని కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం చేశాం, విద్య హక్కు చట్టం తీసుకు వచ్చాం అని వివరించారు.రైతులకు మద్దతు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత.వ్యవసాయ నల్ల చట్టలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించిన తర్వాత మోడీ వెనకడుగు వేశారని అన్నారు.రాహుల్ గాంధీ భారత్ జో డో న్యాయ యాత్ర విజయవంతం అవుతుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.

# రాముడి కటౌట్లు పెట్టుకుని బిజేపి ఓట్లు అడుగుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ముట్టుకునే ధైర్యం ఎవరూ చేయరని అన్నారు. జగద్గురు చెప్పినగాని అశాస్త్రీయంగా అయోధ్య రామాలయం ప్రారంభిస్తున్నారు,ఇది ఎన్నికల స్టంటే... లింగ ప్రాణప్రతిష్ఠ ఎవ్వరూ చేయాలో తెలియదా,ఇది అరిష్టం కాదా...? అని ప్రశ్నించారు. వైఫల్యం చెందిన ఎంపీలలో బండిసంజయ్ నంబర్ వన్ అని అన్నారు.మాజీ ఎంపి వినోద్ కుమార్ కరీంనగర్ కి ఏం చేసాడో చెప్పాలని అన్నారు. దేశ భవిష్యత్తు ని నిర్ణయించే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించండి.కెసిఆర్, వినోద్ కుమార్ లు ఎంపిలుగా ఏం అభివృద్ధి చేసారో,నేను ఎంపిగా ఏం చేసానో చర్చకి వస్తారా..? అని ప్రశ్నించారు. బండిసంజయ్ మాట్లాడిన మాటలు జ్యోతిషం చెప్పినట్లుగా ఉంది.కెటిఆర్ అధికారం కోల్పోయిన అసహనంతో ఉన్నారు.సీఎం పదవి కన్నా కెసిఆర్ పవర్ పుల్ అనేది భ్రమ... కేసీఆర్ పదానికి పూజ చేసుకోండి అని అన్నారు.సీఎం పదవి ఎడమ కాలు చెప్పుతో సమానం అని తండ్రి అంటే కొడుకు సీఎం పదం కంటే కేసీఆర్ పదం పవర్ అంటాడు. జీవితంలో ఎప్పుడూ కూడ బిజేపి, కాంగ్రెస్ కలిసి పని చేయవని అన్నారు.రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేసినారు.

# ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టిన కారు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కాచారం గ్రామానికి చెందిన కొప్పెర మోహన్ రెడ్డి54 అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం పై పెట్రోల్ బంక్‌కు వెళుతూ రోడ్డు దాటుతుం డగా జగిత్యాల నుండి కోరుట్ల వైపుకు వెళుతున్న హుండాయి ఇయాన్ ఏపి15 ఏ ఎల్ 0477 అనే కారు నడుపుతున్న వ్యక్తి అజాగ్రత్తగా అతివేగంగా నడపటంతో ద్విచక్ర వాహనంను డీ కొట్టి మోహన్ రెడ్డిపై నుండి పోవటంతో మోహన్ రెడ్డి అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు.మృతుని భార్య కొప్పెర లక్ష్మి పిర్యాదు మేరకు ఎస్ ఐ శ్యామ్ రాజ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగవైభవంగా గోదాదేవి కళ్యాణ మహోత్సము

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి కోర మీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో భాగంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మంటపం వద్ద ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. గోవిందనామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమములో స్థానిక జడ్పీటిసి సభ్యులు, జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టూ నాలుగైదు జిల్లాల్లో సుందరగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం సుప్రసిద్ధమైనదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయిస్తామని, కళ్యాణ మండపం ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు ఆచరించారు. అనంతరం ఎనగందుల రవీందర్- ప్రభాదేవిలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె సంపత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, ధర్మకర్తలు గుండె కారి మాధవ్,గొల్లబత్తిని మహేష్ తాళ్ల పెల్లి కిరణ్ కుమార్,శ్రీ మూర్తి శ్రీనివాస్,మంతెన మహేందర్,బొల్లం వెంకటలక్ష్మి, ఆలయ మాజీ చైర్మన్లు, కంది తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి రాజయ్య గౌడ్, శ్రీరామోజు రాజ్ కుమార్, నరసింహచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎం సత్యనారాయణ రావు జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ నేత మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు స్వర్గీయ ఎం సత్యనారాయణ రావు 90 వ జయంతి సందర్భంగా ఆదివారం డీసీసీ కార్యాలయంతో పాటు నగరంలోని పలు చోట్ల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మడుపు మోహన్ హాజరై ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెస్సార్ స్వగ్రామమైన వెధిర గ్రామంలో వెన్న రాజ మల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి గ్రామస్తులకు మిఠాయిలు పంచడం జరిగింది.సీనియర్ నాయకులు బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థన, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్ ఆధ్వర్యంలో ఖరా?నగడ్డ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో నగరం లోని స్థానిక హౌసింగ్ బోర్డ్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం నగరంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో %వీ==% యూత్ సభ్యులు సాజిద్, వాజిద్, సమీర్, గార్ల ఆధ్వర్యంలో రోగులకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెస్సార్ రాజకీయ ప్రస్థానం చెరగని సంతకమని, దేశ రాజకీయాల్లో నాడు ఇందిరాగాంధీ నుండి మొదలుకొని నేటి సోనియా గాంధీ వరకు ఆయన పలు కీలకమైన సందర్భాల్లో గాంధీ కుటుంబానికి ముఖ్య సలహాదారుడుగా వ్యవహరించారని, మహా నాయకుడిగా, ముక్కుసూటి మనిషిగా తనదైన ప్రత్యేక గుర్తింపును తెలంగాణ ప్రజల గుండెల్లో నిలుపుకున్నారని తెలిపారు. ఆయన ఆశయాల అడుగుజాడలో ఆయన మనువడు మేనేని రోహిత్ రావు గారు నడుస్తూ ప్రేమే లక్ష్యంగా సేవే మార్గంగా ముందుకు వెళుతూ ప్రజా సేవ చేస్తూ నిత్యం ప్రజల్లో నిలుస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమాల్లో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సమద్ నవాబు పులి ఆంజనేయులు గౌడ్ మడుపు మోహన్ వెన్న రాజ మల్లయ్య అబ్దుల్ రెహమాన్ శ్రావణ నాయక్ కొరివి అరుణ్ కుమార్ కల్వల రామచందర్ బొబ్బిలి విక్టర్ గడ్డం విలాస్



రెడ్డి గుండాటి శ్రీనివాస్ రెడ్డి వన్నం రజిత కుర్రపోచయ్య ఇన్నారెడ్డి రామిడి రాజిరెడ్డి ముల్కల యోనా కవిత కుంభాల రాజకుమార్ వంగల విద్యాసాగర్ హరీష్ సిరిపురం నాగప్రసాద్ సెహెన్నా ముక్క భాస్కర్ గంగుల దిలీప్ మాదాసు శ్రీనివాస్ దండు రవీందర్ కామరెడ్డి రామిరెడ్డి పెద్ది గారి తిరుపతి సిరికొండ శివప్రసాద్ బషీర్ కీర్తి కుమార్ మెతుకు కాంతయ్య జీలకర్ర రమేష్ శారద అబ్దుల్ బారి నదీమ్ మామిడి సత్యనారాయణ రెడ్డి షబానా మహమ్మద్ జీడి రమేష్ హెచ్చి అజ్మత్ ఇమామ్ మంద మహేష్ మాలోతు మహాలక్ష్మి జ్యోతి రెడ్డి దీకొండ శేఖర్ మేకల నరసయ్య, అమ్జాద్ భాయ్, సిరిపురం నాగప్రసాద్, గఫర్ భాయ్, చోటు, యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్మ, పిట్టల సాయి తేజ, అజయ్, పిట్టల హరికృష్ణ, గుండా శ్రీనివాస్, శేఖర్, దాసరపు చందు, కోటి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ పాల్గొనగ మహిళా కాంగ్రెస్ నేత స్వప్న, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు వెంకట రమణారెడ్డి, ఫహద్, కొలగాని అనిల్, జంగంపల్లి కుమార్, సిరిపురం నాగప్రసాద్, పిట్టల సాయి తేజ, తాడూరి అజయ్, వాజిద్, సాజిద్, సమీర్, చామనపల్లి సంపత్, కొత్తకొండ కొమురయ్య, పిట్టల హరికృష్ణ, నాత మల్లేశం మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వప్న, ఇమ్రాన్, ఫహద్, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు పట్టణంలోని వైశ్య భవన్లో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన సాంప్రదాయాలతో జరుపుకుంటారని, సంక్రాంతి పండుగకు ఓ ప్రత్యేక విశిష్టత ఉందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జరుపుకునే 6 పండగలలో మకర సంక్రాంతి కూడా ఒకటన్నారు. ప్రకృతిని అనుసరించి జరుపుకునే పండుగ సంక్రాంతి అని , సూర్యుడు ప్రతినెల ఒక్కొక్క రాశిలోకి ప్రవేశిస్తాడు ఈ మాసంలో మకర రాశిలోకి ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రాంతి అనే పేరు వచ్చిందని తెలిపారు. సంక్రాంతి నుండి రాత్రికాలం తగ్గి పగటి కాలం పెరుగుతుందన్నారు. అజ్ఞానం నుండి జ్ఞానం వైపు సమాజం పయనిస్తుందని భావించాలన్నారు .భీష్మ పితామహుడు ఉత్తరాయణ కాలం వరకు వీక్షించి ఇచ్చాపూర్వక మరణం పొందడం జరుగుతుందని, . అందుకే ఈ కాలాన్ని పుణ్యకాలం అంటారని తెలిపారు. ముఖ్యంగా ఇది రైతుల పండగ, ఈ రోజున నువ్వులు బెల్లముతో కలిపిన ప్రసాదాన్ని స్వీకరిస్తారని, బెల్లం నుండి నువ్వులను ఏ విధంగా నైతే విడదీయలేమో సమాజములో ఉండే మనుషులందరూ కూడా కుల,ధనిక, పేద బేధాలను వదిలిపెట్టి సామాజిక సమరసత తో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రియా మిల్క్ ప్రొడక్ట్స్ ఎం.డి ఏన్ .రామ్మోహన్ రావు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి, సి ఏ నిరంజనా చారి, ఎలగందుల సత్యనారాయణ , బూర్ల దక్షిణామూర్తి , సందీప్ జి, గీకురి శ్రీనివాస్ జి , తడగొప్పుల శంకరయ్య జి , తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల ప్రజలకు ఎంపిపి ముసిపట్ల రేణుక – తిరుపతిరెడ్డి భోగీ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ భోగి, సంక్రాంతి వెలుగు మిమ్మల్ని ఉజ్వల భవిష్యత్ వైపు నడిపిస్తుందని భగవంతుడిగని ప్రార్థిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే మండల ప్రజలు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

## అనుమతులు లేని బెల్ట్ షాప్ నడుపుతున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య, వీణవంక**



అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం..... వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పంజాల కుమార స్వామి గౌడ్ గ్రామంలో అక్రమంగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టు షాపు నడుపుతూ ప్రజలకు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నడనే ఖచ్చితమైన సమాచారం రాగా, వెంటనే పోలీసులు అతని షాపు ను తనిఖీ చేయగా రూపాయలు 5300 విలువ గల బ్రాందీ, విస్కీ, బీర్లు లభించాయి. దొరికిన మద్యంతో పాటు పంజాల కుమార స్వామి ని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఎవరు కూడా ఎలాంటి బెల్టు షాపులు నడుపరాదని, ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించినట్లు అయితే చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకోబడునని, చట్టాన్ని ఎవరు ఉల్లంగించిన ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

## కొత్తకొండ జాతర భక్తుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు

**- డిఎం శ్రీకాంత్**

**సూర్య, హుజురాబాద్**



కొత్తకొండ వీరభద్రస్వామి జాతర కు వెళ్లే భక్తుల సదుపాయం కోసం హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేకంగా బస్ సర్వీసులు నడిపిస్తున్నట్లు హుజురాబాద్ బస్ డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్ లో ఆయన కొత్తకొండ జాతర కోసం వెళ్లే బస్సు సర్వీసులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకొండ జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేదుకు 20 సర్వీసులను హుజురాబాద్ బస్టాండ్ నుండి రోజుకు 100 ట్రిప్పుల వరకు నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణి కులు ప్రైవేటు వాహనాల్లో వెళ్ళనవసరం లేకుండా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ వద్ద ప్రత్యేక కౌంటర్లను, సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు, ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసేందుకు వారు పని చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఐ 2 విబిఆర్ రెడ్డి, కంట్రోలర్ జిఎస్ రెడ్డి, సంతోష్, భూసారపు తిరుపతి, పలువురు కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎం ఎస్ ఆర్ జయంతి

# తుమ్మేటి సమ్మిరెడ్డి జన్మదినోత్సవం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మాజీ పిసిసి అధ్యక్షులు, యం.సత్యనారాయణరావు 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎమ్మెస్సార్ ప్రియ శిష్యుడైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు శివాలయంలో అన్నదానం జరిపారు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సత్యనారాయణ రావు పిసిసి అధ్యక్షులుగా ఉన్న సమయంలో తెలుగు దేశం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో ప్రజా పోరాటాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు . తుమ్మేటి సమ్మిరెడ్డి గత ముప్పై సంవత్సరాలుగా రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి అని హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు అందుబాటులో ఉంటాడని అన్నారు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా కొనసాగిన సమయంలో మార్కెట్ ను రాష్ట్రంలోనే అబివృద్ధి బాటలో ముందుంచారని అన్నార అయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కసుభోజల వెంకన్న సుంకరి రమేష్ ఎండి సలీం ఎగ్గని శ్రీనివాస్ చిన్నింటి నాగేంద్ర, యండి సలీం పాష, జి యండి ఇమ్రాన్, గొట్టే ప్రభుదాస్, పోతిరెడ్డి మల్లయ్య, పోతుల శ్రీనివాస్, యుండి సలీం, ముద్దమల్ల రవి,చెంచల శ్రీనివాస్, చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి, కటుకోజ్వుల శ్రీనివాస్, రోమాల రాజ్కుమార్,మైస సురేష్,దొడ్డే నవీన్,మైస మహేందర్,మైస సురేష్, పనికెల్లా శ్రీకాంత్, గుర్రపు,మహేశ ప్రణయ్, కాగితం శ్రీనివాస్, బోళ్ళ కుమార్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పోటీలతో క్రీడాకారుల్లో నైపుణ్యత పెరుగుతుంది

**- ఫెస్టివల్ కప్ హాకీ**

**సూర్య, హుజురాబాద్**

క్రీడాకారుల్లో నిగూఢంగా ఉన్న నైపుణ్యతను నిర్వహించే క్రీడా పోటీల వల్ల క్రీడాకారుల్లో నైపుణ్యత పెరుగుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హుజురాబాద్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో 5 ఏ సైడ్ ఫెస్టివల్ కప్ ఒకరోజు హాకీ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రాంతంలో ఉన్న హాకీ క్రీడాకారుల నైపుణ్యత మరింత మెరుగుపరచడం కోసం వారిలో ఉత్సాహం నింపడం కోసం క్రీడల పట్ల ఆసక్తి పెంచడం కోసం ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. హాకీ క్లబ్ జిల్లా నాయకులు బండ శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రాంతం.... హాకీ క్రీడాకారులకు పెట్టింది పేరని, ఈ ప్రాంతం నుండి అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని అన్నారు. సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ క్రీడల అభివృద్ధి కోసం క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని, హాకీ క్లబ్ భవన నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, క్రీడాకారులు, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్, సజ్జు, రమేష్, సన్నీ, కోచ్ లు యేముల రవి కుమార్, టి. శ్రీనివాస్, ధనవర్ష రాజు, రాజా, లింగారెడ్డి, సలీం, డిష్ రమేష్, యూసుఫ్, ప్రదీప్, రాజేష్, బత్తుల సమ్మయ్య, తిరుపతి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. హాకీ పోటీలో విజేతలకు బహుమతులు అతిథులు అందజేశారు. అనంతరం క్యాంప్ ఫైర్ నిర్వహించారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ఫెస్టివల్ కప్ హాకీ పోటీలో పాల్గొన్న పలువురు క్రీడాకారులకు టిటిడి మాజీ అనుసంధానకర్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంత రమేష్ పదివేల విలువైన యూనిఫాం, స్టాకింగ్స్ అందజేశారు. క్రీడాకారులకు రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీకి వినతి

**సూర్య, రాయికల్**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అసోసియేషన్ జాయింట్ అక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖలో గత 13 సంవత్సరాల కాలంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం పే స్కేలు అమలు చేస్తూ, ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేసే విధంగా రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించ వలసిందిగా కోరినట్లు వారు తెలిపారు. ప్లానింగ్ అప్రూవల్



బోర్డ్ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల జీతాలను గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పెంచడం కోసం ప్రపోజల్ పెట్టలేదు,కావున ఈ సంవత్సరం సమగ్ర శిక్ష ఉద్యోగుల జీతాలను ప్రస్తుతం ఇచ్చే జీతాలను రెండింతలు చేస్తూ,ప్లానింగ్ అప్రూవల్ బోర్డులో ప్రపోజల్ పెట్టే విధంగా చేయవలసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.కా ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు అనుమల్ల శ్రీనివాస్,అధ్యక్షులు బర్ల నారాయణ,ప్రధాన కార్యదర్శి కుడుకల రవీందర్,ట్రెజరీ చిట్యాల రవి, ఎండి ఫారుక్,సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజేందర్, రాజ్ చందర్,రమేష్,బొడ్డు సురేష్,బి శ్రీనివాస్,ఎన్ రాము,అభినయ్,కే మహేష్ పాల్గొన్నారు.




## అత్యంత వైభవంగా గోదా రంగనాథుల కళ్యాణం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు**

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ గోదా రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి జువ్వాడి కృష్ణారావుని శాలువాతో సన్మానించి ఆశీర్వచనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు గత పది సంవత్సరాలకు పూర్వం ఆలయం ఎలా ఉండేదో ప్రస్తుతం కూడా అలాగే ఉందని రానున్న రోజుల్లో దీన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎల్లేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాకల నర్సయ్య,దండవేని వెంకటేష్,వీరవత్తిని దశరథం,చెట్లపల్లి రంజిత్ గుప్తా,ఎతిరాజం నర్సయ్య,శ్రీరాముల అమరేందర్, నేమురిభూమయ్య,గడ్డం సాయికృష్ణ,తుమ్మనపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి టీ బీసీ జేఏసి కృతజ్ఞతలు

**సూర్య జగిత్యాల టౌన్**



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేపడుతామని ప్రకటించిన ఏ.ఐ.సి.సి.మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపిన 28 రాష్టాలకు చెందిన ఓ.బీసీ సంఘాల ప్రతినిధులలో తమ టీ బీసీ జేఏసి తెలంగాణ అస్సోసియేషన్ ఉన్నట్లు టీ బీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించి అన్ని రంగాల్లో వారి జనాభా కు తగ్గ ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పినందుకు కృతజ్ఞతలు తెలిపామన్నారు.కుల గణనే ఓ బిసిల సమస్యలకు పరిష్కారమని జనాభా దామాషాకు అనుగుణంగా బీసీ లకు వాటా దక్కేలా చేయడానికి రాహుల్ గాంధీ కృషి చేస్తామనటం పట్ల తమ టీ బీసీ జేఏసి తరపున స్వాగతిస్తున్నామన్నారు..ఓబీసీ ల సుదీర్ఘ డిమాండ్ కు రాహుల్ గాంధీ మద్దతు పలికినందుకు ఓబీసీ సంఘాలు ధన్యవాదాలు తెలిపాయని ఆయన పేర్కొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్.

**సూర్య జగిత్యాల**



సారంగాపూర్ మండల కేంద్ర ంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేకుట శేఖర్ అధ్వ ర్యంలో ఆదివారం వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహిం చారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ వాలీ బాల్ టోర్నమెంట్ లో సారంగా పూర్ మండల కేంద్రానికి చెందిన సూర రమేష్ ప్రథమ స్థానంలో నిలువగా, బోర్లకుంట నర్సింగం ద్వితీయ స్థానంలో నిలిచినట్లు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు చేకూట శేఖర్ తెలిపారు. మొదటి బహుమతి 2000 రూపాయల నగదు,రెండవ బహుమతి 1000 రూపాయల నగదు బహుమతి అందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రమేష్, విజయ్, శేఖర్, వెంకట్, రాకేష్, నర్సింగమ్, మధు, రాజు, ఉపేందర్,మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల మిత్రుల స్మారక టోర్నమెంట్ విజేతగా దమ్మనపేట జట్టు

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురిలో నిర్వహించిన చిరకాల మిత్రుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ కప్ విజేతగా దమ్మన్నపేట జట్టు నిలిచింది. పట్టణ కేంద్రంలోనీ కాసెట్టివాడకు చెందిన చెరుకు రాజన్న, వొజ్జల తిరుపతి, శీలం రాజేష్ (పాత్రికేయులు), ప్రముఖ న్యాయవాది తిర్మందాస్ సత్యనారాయణ లు అకాల మరణం చెందగా వారి స్మారకార్థం గత వారం రోజులగా నిర్వహించిన టోర్నీలో 24 జట్లు పాల్గొన్నాయి. ధర్మపురి 11జట్లు, దమ్మన్నపేట జట్టు ఫైనల్ కు చేరగా హెూరా హెూరీగా కొనసాగిన ఫైనల్ మ్యాచ్ లో దమ్మన్నపేట జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వాహకులు టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు ధర్మపురి పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చీపిరిసెట్టి రాజేష్ 20 వేల రూపాయల నగదుతో పాటు నిర్వాహకుల అధ్వర్యంలో ట్రోఫీ నీ అందజేసారు. రన్నరప్ గా నిలిచిన జట్టుకు సాక నిశాంత్ (యుఎస్ఏ) 15వేల రూపాయల నగదు అందజేయగా నిర్వాహకుల అధ్వర్యంలో ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా చిరకాల మిత్రుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ జట్టుకు ధన్యవాదాలు తెలుపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సోమ్ సెట్టి రంజిత్ (చిన్ని), మాదాసు నిఖిల్, గడిపెల్లి భీంరాజ్, డానీ చందు, చల్ల రణధీర్, గడిపెల్లి హృతిక్ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం.

**సూర్య రాయికల్**



వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య, మేళతాలాల నడుమ,భక్తుల గోవింద నామ స్మరణ మధ్య శ్రీ గోదాదేవి రంగనాదుల కళ్యాణ మహోత్సవం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కన్నుల పండుగ జరిగింది.ధనుర్మాసంలో చివరి రోజు (భోగి పండుగనాడు) ఆలయ అర్చకులు జగన్మోహన్ ఆచార్యులు,పురోహితులు రఘునాథాచార్యులు మురళీధర్చార్యులు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో శ్రీ గోదారంగనాథ స్వామి వార్ల కళ్యాణం కన్నులపండుగగా జరిగింది.కళ్యాణ అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సామల లావణ్య వేణు,ఎంపిటిసి కొమ్ముల రాధా ఆది రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి,సురకంటి నాగిరెడ్డి,అనుపురం చిన్న లింబాద్రిగౌడ్,కనపర్తి శ్రీనివాస్,గ్రామ సేవా సమితి అధ్యక్షులు కంటే విష్ణు,నాయకులు గంగారెడ్డి,నారాయణ గౌడ్,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అడ్లూరి

**సూర్య ధర్మపురి:**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పండగను పుర స్కరించుకొని ఆదివారం లక్ష్మీ నరసింహ స్వామిని ఆయన దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయం పక్షాన వారికి మంగళ వాయి ద్యాలతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ యోగానంద నరసింహుని దర్శించుకున్న ఆయన అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర, శ్రీ వెంకటేశ్వర, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను దర్శించుకున్నారు. దేవస్థాన సూపరిండెంట్ ద్యావళ్ళ కిరణ్ వారిని శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, అయ్యోరి మహేష్, వోజ్జల లక్ష్మణ్, సుముఖ్ తదితరులు ఉన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువకులకు పోటీలు

**సూర్య, రాయికల్**



నెహ్రూ యువ కేంద్రం సహకారంతో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కట్కాపూర్ గ్రామంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వివేకా నంద యువతకు స్ఫూర్తిదాయకమని, వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని అన్నారు .గెలుపొందిన విజేతలకు మెమొంటోలు అందజేశారు.మొదటి విజేతగా ఇట్నేనీ అనిల్,రెండవ విజేతగా అడిగెం కార్తిక్, మూడవ విజేతగా యశ్వంత్ రెడ్డి లు బహుమతులు పొందారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ సుధాకర్ రెడ్డి,యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు బట్టు రంజిత్,నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ చింత అనిల్,ముద్దసాని రాజు,ధావన్ పెల్లి లక్ష్మణ్ ,ఆంజనేయులు,మదం మల్లేష్, ,అమ్ముల మహేష్,మహేందర్,కాశ వేణి రాజేందర్, పొనకంటి మహేష్,గుడిపెల్లి అంజి,సిద్ధార్థ,సురేష్, శ్రావణ్, సాయిరాం, మనోజ్,మహేష్, నితిన్,గణేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొండగట్టులో అంగరంగ వైభవంగా శ్రీగోదాదేవి రంగనాథులకళ్యాణం

**సూర్య మల్యాల**



పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం గోదాదేవి రంగనాథుల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా భక్తితో ప్రవత్తులతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా ప్రత్యేక వేదికపై వేదమంత్రోత్సవాల మధ్య వేద పండితులు ఆలయ అర్చకులు కళ్యాణం నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## కోరుట్ల కాంగ్రెస్ పార్టీ లీగల్ అడ్వైజర్‌గా కస్తూరి రమేష్ నియామకం

**సూర్య,కోరుట్ల టౌన్**



కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ,నాయకులకు ఏలాంటి సమస్యలున్న వాటి పరిష్కారం కోసం సలహాదారుగా న్యాయవాది కస్తూరి రమేష్ ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం పట్టణంలోని జువ్వాడి స్వగృహంలో జరిగిన సమావేశములో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,ఉపాధ్యక్షులు నయీమ్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు,సంగ లింగం,మ్యాకల నర్సయ్య,రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాథోడ్ దీప్తి ఆత్మహత్య సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

**- టి జీ యు యస్ జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

**సూర్య జగిత్యాల**



గిరిజన విద్యార్థిని రాథోడ్ దీప్తి అనుమానాస్పద మృతిపై వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ జీ యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు ,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దోషులు ఎవరైనా ఉపేక్షించకుండా చట్టరీత్య శిక్షపడే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ,ఆత్మహత్య సంఘటన జరిగిన తల్లిదండ్రులకు ఆలస్యంగా తెలియజేయడం,డెడ్ బాడీ ని ఎంజీఎం కు తరలించడంలో తొందరపడడం, యాజమాన్యం చర్యను తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. యూనివర్సిటీ మేనేజ్మెంట్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భోగభాగ్యాల పండుగ భోగిపండుగ

## - డు డు బసవన్న, హరిదాసు విన్యాసాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలుగువారి అతిపెద్ద ప్రాధాన్యత పర్వ దినం సంక్రాతి పండుగను మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. మొదటిరోజు భోగి పండుగతో ప్రారంభం తెలుగు లోగిళ్ళన్ని కలకళలాడుతాయి, సంక్రాంతి తొలి పండుగ భోగి పండుగను మండల ప్రజలు ఆదివారం ఇంటింటా ఘనంగా జరుపుకున్నారు. భోగభాగ్యాలను అందించే భోగి పండుగను అత్యంత ఆధ్యాత్మికంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కోలాహలంగా నిర్వహించారు, ఉదయమే యువత స్థానాలను ఆచరించి భోగి



మంటలు కాగారు. ప్రకృతి అనుసంధానగా రైతు కుటుంబాలన్ని దేశ సౌభాగ్యాన్ని వెల్లివిరిసెలా పర్వదినం ప్రతీకగా మహిళలు రంగురంగుల ముగ్గులనువేసి పూలతో అలంకరించారు. మామిడితోరణాలతో లక్ష్మిని ఆహానిస్తూ భోగికుండల్లో రంగవల్లులను తీర్చిదిద్దారు, భోగి కుండల ముత్యాలముగ్గిల్లో గృహాలను గౌరీమాతను ప్రతీకగానిలిపి నవధాన్యాలను పోసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. దూదూబసవన్నలు ఆటపాటలతో గంగిరెద్దులను ఆడిస్తూ ఇంటిల్లిపాధిని ఆనందోత్సాహాలతో ముంచెత్తారు. గ్రామల్లో ఇంట్లో చిన్నారులను హరి దాసువేషధారణ వేసిపలువురిని అలరించారు. రైతులు పశువులకు స్థానాలుచే పించి,పంటపొలాల్లో భోగిపులగచల్లి దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

## కమనీయం..రమణీయం.. గోదారంగనాయక కళ్యాణం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అంగరంగ వైభవం గా శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవని వేదపండితుల మంత్రో చ్ఛరణ ల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణము ఎంతో కమనీయంగా కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే శ్రీ గోదాదేవి రంగనాయకుల స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పర్వదినంనాడు అమ్మవారికి కళ్యాణం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వామివారికి సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో వేదమంత్రోత్సవాల మధ్య కళ్యాణం నిర్వహించగా కళ్యాణ మహోత్సవంను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు అధిక పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.ఉత్సవ మూర్తులను పలువురు ప్రజా ప్రతినిధులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్ ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, వేద పండితులు వల్లూరి మహేష్ శర్మ , సతీష్ శర్మ, సముద్రాల కిషోర్ శర్మ, ఆచార్య హర్ష, కృష్ణ చైతన్య వార్డు సభ్యులు ,హిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలకు రాజకీయ వాటా కోసం పోరాటం.

**సూర్య-పెద్దపల్లి రూరల్**

రాజకీయంగా మాదిగలకు న్యాయంగా రావాల్సిన వాటా సాధించుకోవడం కోసం పోరాటం చేస్తామని మాదిగశక్తి జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి తెలిపారు. మాదిగ శక్తి వ్యవస్థాపకులు గౌరవ బొంకూరి. సురేందర్ సన్ని ఆదేశాల మేరకు పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామ నూతన కమిటీనీ ఆదివారం ఎన్నిక చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ కమిటి గౌరవ పెద్దలుగా కల్వల రామస్వామి, కుమ్మరి మోహన్ బాబు, కల్లెపల్లి సతీష్, కుమ్మరి స్వర్ణ ప్రకాష్, కుమ్మరి భిక్షపతి, అధ్యక్షులుగా కుమ్మరి సదయ్య, ఉపాధ్యక్షులుగా బర్ల రాకేష్, పెద్ద సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా మొదుంపల్లి చిన్న అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా కుమ్మరి శ్రీశైలం, కోశాధికారులుగా కుమ్మరి చిన్న సందీప్, మోధుంపల్లి ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా కల్లెపల్లి కిషోర్, కుమ్మరి సతీష్, కార్యవర్గ సభ్యులుగా కల్లెపల్లి నెహ్రూ, మోదుంపల్లి పర్వతాలు, కల్లెపల్లి స్వామి, మొదుంపల్లి నరేష్, సుద్దాల శ్రావణ్, కుమ్మరి నగేష్, కుమ్మరి విజయ్, కుమ్మరి లింగయ్య, కల్లెపల్లి సందీప్, కుమ్మరి రవీందర్, మొదుంపల్లి చిన్న అంజయ్య లను ఎన్నిక చేసినట్లు పేర్కొన్నారు. జరిగింది.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఆర్జీ-3 అధికారుల సంఘం పదవికి నామినేషన్

**సూర్య సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3,ఏపీఏ డివిజన్ అధికారుల సంఘం (సీఎంఓఏ)ఉపాధ్యక్ష పదవికి ఓసీపీ-2 ప్రాజెక్టు లో పని చేస్తున్న ఎస్ఈ టీ. నాగేశ్వరరావు ఆదివారం నామినేషన్ వేశారు. సింగరేణిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగా, ఈయన తన నామినేషన్ పత్రాన్ని జీఎం నరేంద్ర సుధాకర్ రావు కు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం గుంజపడుగు రఘుపతి, ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ కుర్మా రాజేందర్ ఉన్నారు.

## కేసిఆర్ నాయకత్వంలోనే మన సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట

### -బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రజా రంజక పాలన అందించిన, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మన సంస్కృతి, సంప్రదాయలకు పెద్దపీట వేసారని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని ప్రధాన చౌరస్తా లో భోగి మంటలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర, జిల్లా, రామగుండం నియోజకవర్గ ప్రజలు సిరిసంపదలతో ఆయురారోగ్యాలతో జీవించాలని భోగి పండుగ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన గంగిరెద్దుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇంకా ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ పాముకుంట్ల భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్, అచ్చే వేణు, మేతుకు దేవరాజ్, తోకల రమేష్, చెలుకలపల్లి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, ఓదేలు, స్వప్న, రమ్య యాదవ్, సందిప్ తదతరులు పాల్గొన్నారు.

## బీ. జే. పి జిల్లా ఉపాధ్యక్షులు గా మచ్చగిరి రాము..!

**సూర్య సెంటినరీ కాలనీ**



భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మచ్చగిరి రామును నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ పార్టీలో సీనియర్ నాయకులు గా వివిధ పదవులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి పాటు పడుతానని పేర్కొన్నారు. తన పై ఎంతో నమ్మకంతో జిల్లా ఉపాధ్యాక్ష బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు రాజేందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. మచ్చగిరి రాము కు బీజేపీ జిల్లా ఉపాధ్యాక్ష పదవిలో నియమించడం పట్ల మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## సంక్రాంతి సందర్భంగా పోతారంలో కబడ్డీ పోటీలు

**సూర్య ముత్తారం**

సంక్రాంతి పండుగ సందర్భంగా ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో, సంగెం వెంకటరాజం ఆర్గనైజర్ గా గ్రామంలోని యువకులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పోటీ పడగా ప్రథమ బహుమతిగా ఉప్పు హరీష్ టీంకు 3000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా ఊట్ల వెంకటేష్ టీంకు 2000 రూపాయల నగదును పోటీలో గెలిచిన క్రీడాకారులకు ముఖ్య అతిథిగా వచ్చిన గ్రామ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఉప సర్పంచ్ తూదూరి నరేందర్, ఆర్గనైజర్ సంగం వెంకటరాజం అందజేశారు. యువకులు మంచి ఆటపాటలతో మానసికంగా, ఆరోగ్యపరంగా దృఢంగా ఉంటారని సర్పంచ్ తెలిపారు. యువకులు ఉత్సాహంతో పోటీలో పాల్గొన్నారు.








## ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఆయా భక్తులు ఆదివారము అయోధ్య రాముల అక్షింతలను ఇంటింటికి పంపించేశారు ఆదివారం అయోధ్య రాముల అక్షింతలను ఆలయాల అభివృద్ధి కమిటీ తో పాటు విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేశారు. అయోధ్య రామాలయం చిత్రపటం తో పాటు అక్షింతలు అందజేశారు. మండలంలోని మొట్లపల్లి, గంగారం, మీర్జంపేట్ గ్రామాల్లో ఇంటింటికి అయోధ్య రామాలయం చిత్రపటం తో పాటు అక్షింతలు అందజేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు మహిళలు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు ,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కట్రెవుల పండుగ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గ్రామంలో రైతులు ఘనంగా కట్రెవుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద కాడెద్దులను అలంకరించి గ్రామంలోని అన్ని పశువులను ఊరు బయట ఒకదగ్గర మామిడి తోరణాలు కట్టి అలంకరించి ఉంచుతారు. అక్కడ అష్టదిక్పాలకులు పాడిపంటలను పశువులను చల్లంగా చూడాలని బోనం వండి ఆ బోనంతో పశువుల చుట్టూ తిరిగి ఒక దగ్గర సమర్పిస్తారు. అప్పుడు పశువుల అన్నింటిని వదులుతారు. అనతి కాలం నుంచి వస్తున్న ఆచారాన్ని గ్రామస్తులు అలాగే కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు వెంకటేశం, మార్కు లక్ష్మణ్, బుర్ల గట్టయ్య, రైతులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**సూర్య మంథని**



మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో ఒగ్గు కళాకారులు డోలు చప్పులతో ఇంటి ఇంటికి మహిళలు బోనం ఎత్తుకొని శివసత్తులతో పెద్దమ్మ తల్లి గుడి వద్దకు చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ, గుడి ముందు ఒగ్గు కళాకారులచే పట్నం వేసి బోనాలు చెల్లించారు.అనంతరం పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.యాదవ సంఘం నాయకులు కన్నెబోయిన కుమార స్వామి,కన్నెబోయిన ఓదెలు,కన్నెబోయిన కొమురయ్య,మాదరబోయిన వెంకటేష్, మిరియాల కుమార్, గట్టయ్య, కతయ్య, రాజయ్య,సదానందం,యాదవ కులస్తులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## బీసీ లైజన్ ఆఫీసర్ ను నియమించండి

### -సీఅండ్ఎండీ కి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో బీసీ లైజన్ ఆఫీసర్ ను నియమించాలని సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఎస్.బీ. సీ. ఈ. ఏ) చీఫ్ అడ్వైజర్ చిల్కా శ్రీనివాస్, ఆర్జీ-1 ప్రెసిడెంట్ డా. మధు కుమార్ సంస్థ సీఅండ్ఎండీ ఎన్. బలరాం నాయక్ ని కోరారు. రామగుండం రీజన్ పర్యటనకు వచ్చిన సీ%డ% ఎండీ ని వారు మర్యాద పూర్వకంగా కలిసారు. బీసీ ల సమస్యలు పరిష్కరం అవుతాయని అన్నారు. సీ అండ్ ఎండీ సానుకూలంగా స్పందించి త్వరలో లైజన్ఆఫీసర్ నియమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో కడారి కుమారస్వామి, సదానందం, అన్నం శ్రీనివాస్, మల్లేష్, జక్కుల శ్రీనివాస్, సహదేవ్, ఇతర బి.సి.నాయకులు పాల్గొన్నారు.

# శ్రీరామ జ్యోతులతో దేశమంతా అయోధ్య దీపావళిగా విరాజిమ్మాలి

## - ఆర్.ఎస్.ఎస్. జిల్లా ప్రచారక్ బుర్రా లోకేష్ జీ

**సూర్య,రాయికల్**

ఈ నెల-22 న అయోధ్య లో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజున శ్రీరామ జ్యోతులతో దేశమంతా అయోధ్య దీపావళిగా విరాజిమ్మాలని ఆర్.ఎస్.ఎస్. జిల్లా ప్రచారక్ బుర్రా లోకేష్ జీ అన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో ఆదివారం రాయికల్ పట్టణంలో విజ్ డమ్ హైస్కూల్ లో,రామాజీపేట్ ఉన్నత పాఠశాల, అల్లిపూర్ గడికోట ఆవరణ లో జరిగిన సంక్రాంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 500 వందల సంవత్సరాల నుండి పోరాట చేసిన కోట్లాది మంది హిందువుల కళ సాకరమవు తుందని, ఆ రోజున హిందువులందరు తమతమ నగరాల్లో, గ్రామాల్లో గల దేవాలయాలను దర్శించు కుని,ఈ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని టీవీల్లో తిలకించాలని, ఆ రోజు రాత్రి ప్రతీ



ఇంటిలో ఐదు దీపాలు వెలిగించాలని,రెండు దీపాలు ఇంటి లో దేవుని వద్ద, రెండు దీపాలు ఇంటి ముఖ ద్వారం వద్ద, ఒకటి తులసీ మాత వద్ద వెలిగించాలని, దీపాలకాంతులతో దేశమంతా అయోధ్య మయమై దీపాలతో దీపావళి పండుగలా గా దేదీప్యమానంగా వెలుగొందాలని,ఐదు దీపాలు ఐదు వందల సంవత్సరాల పోరాట విజయానికి ప్రతీక అని, ఐదుకంటే ఎక్కువగా వీలైనన్ని దీపాలు వెలిగించాలని ఆయన అన్నారు.అలాగే హిందూపండుగలలో సామాజిక సమరత ఇమిడి వుందన దీనికై సంఘం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఖండ శారీరక్ ప్రముఖ్ కల్లెడ భీమరాజు,ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, బొమ్మకంటి రాంగోపాల్, డాక్టర్ తురగ రాజరెడ్డి,దొంగ జితేందర్, కుర్మ మల్లారెడ్డి,కాయితి గంగాధర్, గాజెంగి అశోక్, తోపారపు రవీందర్, వాసం జలంధర్, గన్నవరం గంగాధర్, వీరబత్తిని శంకర్, కుర్ర శ్రీనివాస్, చెంగలి మహేష్ లు రామాజీపేట్ లో ఎంపిటిసి ఆకుల మహేష్, పందిరి లక్ష్మీ నర్సయ్య, దుగ్యాల లక్ష్మీపతిరావు,వట్టిమల్ల శ్రీను,కట్ట రాము, బోయిని నరేందర్,సూర సాయి, అల్లీపూర్ లో సిరిపురం ఆనంద్,గొడ్డన్ల రాజశేఖర్, రచన్, రమేష్, స్వయం సేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ పరామర్శ

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో బూస భూమయ్య, రేండ్ల రామయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎంఓఏ ఉపాధ్యక్షులు దీటి చంద్ర మౌళి, బీఆర్ఎస్ అధ్యక్షుడు జాపతి శేఖర్, వేగోళపు భాను గౌడ్, భూస కనకయ్య, యూత్ నాయకులు బూర్గు రాజు గౌడ్ పాల్గోన్నారు.

## ఘనంగా గోదాదేవి రంగనాథ కళ్యాణం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ కోదండ రామాలయంలో గోదాదేవి-రంగనాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భోగి సందర్భంగా పూజా రులు సౌమిత్రి మురళి ఆచార్యులు, సౌమిత్రి కృష్ణమాచార్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. లద్నాపూర్ గ్రామం లో శ్రీదేవి భూదేవి సమేతంగా గోదాదేవికి రంగనాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రజలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రామ మందిర అక్షింతల ఊరేగింపు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల, రెడ్డిపల్లి, గంగారాం, ఎలబాక గ్రామాలలో ఆదివారం అయోధ్య నుండి శ్రీరాముని అక్షింతలు రావడం జరిగింది. కాగా ఆదివారం గ్రామంలోని శివాలయంలో ఆ అక్షింతలను ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికి పంపిణీ చేశారు. పార్టీలకు అతీతంగా డిజే పాటలతో, మంగళహారులతో మహిళలు అంగరంగ వైభవంగా అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ అఖండ భారత అవని ఎన్నో ఏళ్లుగా హిందువులంతా మహా యజ్ఞంగా భావించే అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం చేపట్టిన నాటి నుండి కండ్లు కాసేలాగా ఎదురుచూస్తున్న భారతదేశ హిందూ పౌరులకు అఖండ జగతిలో జనవరి 22న శ్రీరాముడు ప్రాణ ప్రతిష్ఠ కాబోతున్నాడని సంతోషిస్తూ, అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపియడం ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. భారతదేశం సుభిక్షంగా, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతారని, శ్రీరాముని ప్రాణ ప్రతిష్టకు ముందు జనవరి 20 నుండి జనవరి 24వ తేదీ వరకు ప్రతి ఒక్కరి గృహంలో ఐదు రోజులు 5 దీపాలు వెలిగించాలని, శ్రీరామ మందిరంతో దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, శ్రీరామ జపం చేస్తూ నిత్యం శ్రీరామున్ని స్మరించుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తక్కల్లపల్లీ యువకులు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కళ్ళపల్లీ యువకులు కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్వర్యంలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసం వేములవాడ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బిసి సెల్ మండల అధ్యక్షుడు ఆల్లకొండ లింగం గౌడ్ అధ్వర్యంలో 50 మంది యువకులు పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దమ్మ తిరుపతి రెడ్డి, పోచంపల్లి ప్రేమ్ కుమార్ తదితులున్నారు.

## వ్యక్తి ని కొట్టిన విషయంలో ఒకరిపై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

ఒక వ్యక్తిని అకారణంగా కొట్టడంతో... ఆ వ్యక్తి పై కేసు నమోదు జరిగిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన ముద్దమల్ల తరుణ్ తండ్రి అశోక్ ను జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కూర్చొని ఉండగా అక్కడికి కొయ్యడ సిద్దార్థ్ అలియాస్ స్టెఫీన్ తండ్రి వాసు అకారణంగా బూతులు తిట్టి, తన చేతికి గల కడియంతో ఎడమ కన్ను పైన, ముక్కుపైన కొట్టారు. రక్త గాయాలు అయిన తరుణ్ పోలీస్ స్టేషన్ కి రాగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు.

## తిరుమలలో కోటి హనుమాన్ చాలీసా పారాయణం

**- హాజరైన చొప్పదండి సరస్వతి సేవాదళ్ సభ్యులు**

**సూర్య, చొప్పదండి**



అయోధ్యలో నిర్వహించబడుతున్న శ్రీ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం ఏడు కొండలు ఏడు రాత్రులు ఏడునిద్రలతో సప్తాహ అఖండ శ్రీహనుమాన్ చాలీసా పారాయణం శ్రీ రామచంద్ర పుష్కరిణి తిరుపతిలో శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ వారి స్వహస్తములచే జరుగుతుంది. ఈ కార్యక్రమమునకు చొప్పదండిలోని జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులను దండే రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో కోటి హనుమాన్ చాలీసా పారాయణునకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి తిరుపతి వెళ్ళు సభ్యులను శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయము నుండి మధ్యాహ్నం 3:30 నిమిషములకు ప్రారంభమై శ్రీ వెంకటేశ్వర మణికంఠ దేవాలయము వరకు శోభాయాత్ర నిర్వహించారు.ఈ శోభయాత్రలో విశ్వహిందూ పరిషత్ చొప్పదండి అధ్యక్షులు పడకంటి కృష్ణ,కొల్లూరి ఆనందం, నలుమాచు సుధాకర్,కటకం మల్లికార్జున్, బొల్లం సాంబమూర్తి,కొత్తపల్లి లక్ష్మణ్ బాబు,చీకట్ల లచ్చయ్య,డోలక్ రాజు, చిలుకునూరి లక్ష్మీరాజం, సుమిత్రమ్మ, సరోజన, గాజుల రమాదేవి, విజయలక్ష్మి, జయలక్ష్మి,శారద దండే సత్తమ్మ సుభద్ర జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని వినతి

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పని చేసే మైనింగ్ స్టాఫ్ సమస్యలను పరిష్కరించాలని మైనింగ్ స్టాఫ్ కన్వీనర్ మాదాసు రామ్మూర్తి మరియు కో-కన్వీనర్ నాగేల్లి సాంబయ్యలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వడ్డీ ఎల్లయ్య ని కోరారు. సింగరేణి సంస్థ లో గుర్తింపు సంఘం గా ఎన్నికైన సందర్భంగా వారికి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి మైనింగ్ స్టాఫ్ సమస్యలను వివరించడం జరిగింది. అధ్యక్షులు సీతారా మయ్య స్పందిస్తూ సమస్యలపై మరియు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాకు పూర్తిస్థాయి అవగాహన ఉందని, కంపెనీతో జరిగే మొదటి స్ట్రక్చర్ సమావేశంలో ఈ సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి మైని ంగ్ స్టాఫ్ అసోసియేషన్ నాయకులు చల్లా రవీందర్ రెడ్డి, దొంగరి శ్రీని వాస్, కొవ్వూరి వెంకటేశ్వర్లు, జే.కార్తీక్, సంజీవ్, సుధాకర్‌లు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆదర్శం..

**- క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ ...**

**03 సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి వారి తల్లి పేరు మీద లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి గత 20 సంవత్సరాలుగా గ్రామం తో పాటు మండలం నియోజకవర్గంలోని పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు రశ6 బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మంత్రి స్వగృహంలో లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2024 క్యాలెండరును స్థానిక జెడ్పిటిసి గీకురు రవీందర్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేద విద్యార్థులను ఆర్థికంగా వెన్ను తట్టి ప్రోత్సాహిస్తూ, సామాజిక కార్యక్రమాలు చేస్తున్న లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్దం నరసింహారెడ్డి సీనియర్ నాయకులు గునుకుల రాజేశ్వర్ రెడ్డి గట్టు పరశురాములు జర్నలిస్ట్ రాకం అనిల్ కుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపిలో చేరిన ఎంపీటీసీ

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నుండి ఎంపీటీసీ స్వప్న చంద్రారెడ్డి 300మంది కార్యకర్తలతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షుడు నగునూర్ శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**సూర్య వేములవాడ**



వేములవాడ రాజన్న అనుబంధ దేవాలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీనరసిం హస్వామి, వేణుగోపాల స్వామి ఆలయా లలో ఆదివారం గోదా రంగనా థ స్వామి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆల యంలో తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా గోదాదేవి రంగనాథ స్వామీ కళ్యాణం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం గోదాదేవి రంగనాథ స్వాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవంలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నెల్లుట్ల కనకయ్య వరలక్ష్మి ఆధ్వర్యంలో రంగనాథ స్వామి కళ్యాణ వేడుక కమనీయంగా సాగింది.ఇట్టి వేడుకకు భక్తులు భారీగా తరలివచ్చారు వేదమూర్తులైన బ్రాహ్మణతములు కృష్ణమాచార్య ఆధ్వర్యంలో వేడుక జరిగింది.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## పలువురుపై వీధి కుక్కల దాడి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.మున్సిపల్ పాలకవర్గానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు రగుడులో ఆదివారం తెల్లవారు జామున కుక్కలు దాడి చేయగా ముగు రికి తీవ్ర గాయాల య్యాయి.మూడు సంవత్సరాల బూర సాయి చరణ్ పై కుక్క దాడి చేయగా ముఖంపై తీవ్ర గాయం అయింది.వంగ దేవయ్య, జెల్ల ఎల్లవ్వ పై కుక్కలు దాడి చేశాయి. దీంతో వారికి కూడా తీవ్ర గాయాల య్యాయి ప్రస్తుతం వీరు సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. ఇప్పటికి పలుమార్లు మున్సిపల్ పాలకవర్గానికి,అధికారు లకు విన్నవించిన పట్టించుకోవడంలేదని, విలీన గ్రామాలపై అధికారులకు శ్రద్ధ లేదని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కామ్రేడ్ అమృతలాల్ శుక్లా 33వ వర్ధంతి

**సూర్య తంగళ్లపల్లి**



స్వాతంత్ర సమరయోధుడు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకుడు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ అమృత్ లాల్ శుక్ల గారి 33వ వర్ధంతి సందర్భంగా తంగళ్ళపల్లి మానేరు నది ఒడ్డున గల స్థూపానికి ఘన నివాళులర్పించి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు ఆయన పుత్రుడు శాంతి ప్రకాష్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాంతి ప్రకాష్ శుక్లా మాట్లాడుతూ అమృత్ లాల్ శుక్ల సిరిసిల్లలో జరిగిన ఆంధ్ర మహాసభ ఇచ్చిన పిలుపు మేరకు ప్రభావితుడై నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకొని తను చేస్తున్న ఉపాధ్యాయ వృత్తిని వదులుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని ప్రధాన భూమిక పోషిస్తూ మిల్ టెంట్ పోరాటాలు నిర్వహిస్తూ రాజన్న సిరిసిల్ల ప్రాంతంలో ఉన్నటు వంటి దొరలను , జాగిర్ధాలను తరిమికొట్టాడు భాంచంన్ దొర కాల్లు మొక్కుతా అనే వాళ్లను చైతన్యపరిచి తుపాకీ పట్టించి సాయుదపోరాటం చేయించాడు భూమి కొరకు భుక్తి కొరకు వెట్టిచాకిరి విముక్తి కొరకు దోపిడికి వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణం కోసం తుది శ్వాస వరకు పోరాడిన మహనీయుడన్నారు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా కూడా గెలిపించుకున్నారన్నారు సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ ఆనాడు అమృత్ లాల్ శుక్ల లాంటి కమ్యూనిస్టు నాయకులు చేసిన పోరాట ఫలితంగానే రజాకాలనుండి దొరల నుంచి భూస్వాముల నుండి పేద ప్రజలకు విముక్తి లభించింది ఇప్పుడు మనం ఇంత స్వేచ్ఛగా బతుకుతున్నాం అంటే ఆనాడు కమ్యూనిస్టు నాయకులు తమ ప్రాణాల సైతం ప్రాణంగా పెట్టి పోరాడిన ఫలితంగానే తెలంగాణ ప్రజలకుస్వేచ్ఛ లభించిందన్నారు ప్రస్తుతం పెట్టుబడిదారి రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తాత్కాలిక ప్రయోజనాలు కల్పిస్తూ యువతను చైతన్యం కాకుండా స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం ఉపయోగించుకుంటున్నారని దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలను రాజకీయ నాయకులు చూసుకుంటున్నారు అధికారం కోసం కులం మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని బిజెపి అధికారంలో వచ్చిన నుండి దేశంలో విపరీతమైన.మత పరమైన రాజకీయం చేస్తుందని హిందూ ముస్లిం క్రిస్టియన్స్ మధ్య శత్రుత్వం పెంచుతూ మూడవసారి అధికారంలోకి రావాలని ప్రయత్నాలు చేస్తుంది అందులో భాగంగానే రామ మందిరం పూర్తి కాకుండనే పీఠాధిపతులు వ్యతిరేకిస్తున్న పట్టించుకోకుండా మందిరాన్ని మందిర ప్రారంభోత్సవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్నారని ఇలాంటి రాజకీయ పార్టీల భ్రమలలో యువత పడకుండా సమ సమాజం కోసం పోరాటం చేసిన అమృత లాల్ శుక్ల ఆశయ సాధన కొరకు సమసమాజ నిర్మాణం కొరకు యువత ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోడం రమణ, ఎగమంటి ఎల్లారెడ్డి, శ్రీరామ్ సదానందం , సూరం పద్మ , మోర అజయ్ ,ఎలిగేటి రాజశేఖర్ , సిరిమల్లె సత్యం , కూచన శంకర్ , బెజుగం సురేష్ , దాసరి రూప , లింగంపల్లి కృష్ణవేణి, కుమ్మరి కుంట కిషన్ , గోవిందు లక్ష్మణ్ కంది మల్లేశం , కుడిక్యాల కనకయ్య , గోరంతల రాజమల్లు,శ్రీనివాస్, సదానందం, గంగాధర్, రాము , వేణు , వెంకటేశం, హరిదాసు , సంపత్ , కనకయ్య , పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఏస్ పార్టీ ఉనికి చాటు కునేందుకే మాజీ ఎంపి వినోద్ పర్యటన

**- ఆరు గ్యారెంటీల పై కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు స్పష్టత**

**సూర్య. ఇల్లంతకుంట**



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఏస్ పార్టీ ఉనికి చాటుకోవడానికే పర్యటనలకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ బయలుదేరాడని ఎంపిపి ఉట్కూరి వెంకట రమణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ లు ఘాటుగా విమర్శలు చేశారు. ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో వారుమాట్లాడుతూ శనివారం మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన ఆరోపలను తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న%శీ%దున తన ఉనికిని చాటుకోవడానికే వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే మాటలు మాట్లాడడం విడ్డూరంగా ఉన్నాయన్నారు. ప్రజలు బి ఆర్ ఏస్ పార్టీ ని తిరస్కరించి ఇంటికి పంపించిన తీరు మారలేదన్నారు.మళ్లీ ప్రజలను తప్పుదోవ పట్టియడానికి మీరు మండల పర్యటనలు, కాలయాపన చేస్తున్నారన్నారు.ఎంపి గా ఉన్నప్పుడు ఈమండలానికి ఏం అభివృద్ధి పనులు చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజుల్లోనే రెండు హామీలను పూర్తి చేశామని, మిగతహామీలు కూడా పూర్తి చేస్తామని చేసే బాధ్యత కూడా మాదే అన్నారు. హామీలు పూర్తయ్యేంతవరకు ఓపిక పట్టాలని కోరారు. రేపు వచ్చే పార్లమెంటుఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలపోచయ్య, సీనియర్ నాయకులు ఒగ్గు రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, ఎస్ సి సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం,ఫిషర్ మెన్ అధ్యక్షులు జెట్టి మల్లేశం,బడుగు లింగం,అనిల్,మాజీ ఎంపీటీసీ కనుకయ్య,యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఒగ్గు మధు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మండల బీజేపి నూతన అధ్యక్షుడికి సన్మానం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా నియామక మైన సిరిసిల్ల పాక్స్ డైరెక్టర్ శ్రీదర్ రావును సన్మానించి, పూలమాలలు వేసి స్వీట్లు తినిపించిన పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు,బీజేపి మండల జనరల్ సెక్రటరీ రాజు,మంచికట్ల ప్రసాద్, బిజెపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తడగొండలో వైభవంగా గోధ రంగనాయకుల కల్యాణం మహోత్సవం

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ గోదా రంగనాయకుల కల్యాణ మహోత్స వాన్ని అర్చకులు కల్వకుంట్ల మోహనకృష్ణ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి ఉత్సవమూర్తులను అలంకరించి వేదికపై ఆసీనులను చేసి కనుల పండుగగ కళ్యాణం జరిపించారు. వివాహ మహోత్సవము భక్తులు నేత్ర నందంతో మంత్రముగ్ధులు అయినారు. సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి దంపతులు పూజ మీద కూర్చొని కళ్యాణోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ,వార్డ్ సభ్యులు మినుకుల శ్రీనివాస్, నాయకులు బొమ్మన కిష్టారావు, బుర్ర రాజు, ఆమిదాల రాజిరెడ్డి,చేపురి మైపాల్, రెండ్ల మహిపాల్, శ్రావనపల్లి అనిల్, కట్ట ప్రవీణ్ ,సావనపల్లి శంకర్ ,కట్ట చందు, చల్ల తిరుపతి, ఉయ్యాల నవీన్, మహిళలు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాలిపల్లి పెద్దమ్మ తల్లీ ఆలయంలో చోరీ.

**సూర్య. ఇల్లంతకుంట**





మండలం లోని గాలిపల్లి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లీ ఆలయం లోని గంట చోరీ గురైనట్లు ఆలయ కమిటీకి సభ్యులు ఆదివారం చూసినట్టుగా తెలిపారు.ఆలయ ఆవరణలో అమర్చిన సిసి కెమెరా పుటెజీలు పరిశీలిస్తే గత డిసెంబర్ 31న ఆలయ ద్వారం కు ఎదురుగా కట్టిన 5 కిలోల గంట చోరికి గురైనట్లు, దాని విలువ ?10 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆలయ ఆవరణలో మొపేడ్ వాహనం పై వచ్చిన వ్యక్తి గంట పట్టుకొని జారుకున్నట్లు కెమెరా లో నిక్షిప్తమైనట్లు, చోరికి పాల్పడ్డ వ్యక్తిని చూసినట్లు వుంటే సమాచారాన్ని ఇచ్చినట్లయితే తగిన పారితోషికం అందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపుతూ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2000 సం.బ్యాచ్ కు చెందిన గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామానికి చెందిన ఎదురుగట్ల నర్సయ్య ఇటీవల అనారోగ్యం భారిన పడి మృతి చెందగా ఆ కుటుంబానికి పూర్వవిద్యార్థులు ? 17 వేలను ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు.5 ఏళ్ల కూతురు వుంది.కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.మల్లేశం, కిరణ్, శ్రీకాంత్ రెడ్డి, సంపత్ రెడ్డి, రమణారెడ్డి, తిరుపతి, రాములు వున్నారు.




## పొత్తూరు లో బీరయ్య పండగ బోనాలు

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని పొత్తూరు గ్రామంలో సంక్రాతి పండుగను పురస్కరించుకొని బీరయ్య బోనాల పండుగ కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుకున్నారు. ఉదయం కుర్మ సంఘ సభ్యులు, మహిళలు బోనాల తో ఓగ్గు డోలు సప్పుల్ల మధ్య ఊరేగింపుగా బీరయ్య ఆలయం వరకు వెల్లి నైవేధ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ శేషాద్రి పంక్షన్ హాల్, సీనియర్ న్యాయవాది పోలే శ్రీనివాస్ సంఘ సభ్యులకు, గ్రామాస్థులకు బోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్మ సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాలల చట్టాలపై అవగాహన

**సూర్య. ఇల్లంతకుంట**



మండలం లోని జంగారెడ్డిపల్లే గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలోఎన్ ఏస్ ఏస్ శిభిరంలో గ్రామంలో వివిధ రకాల పనులను చేపట్టగా ఆదివారంకు 4రోజులకు చేరాయి. శిభిరం లో భాగంగా ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఎలగందుల పరమేశ్వర్ మాట్లాడుతూ బాలల చట్టాలపై,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 యొక్క ప్రాధాన్యతను వివరిం చారు. మూఢనమ్మకాలపై, బాల్య వివాహలపై, బాల కార్మికులను పనిలో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరమని, అట్లాంటి పరిస్థితి లో ఉండగా 1098 కాల్ చేసి సేవలను పొందేలా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ కుమారస్వామి, లెక్చరర్స్ శ్రీనివాస్, ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## మీ ఇంట్లో ఒకడిగా ఉంటా మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటా

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య - కథలాపూర్**

ముందుగా చెప్పినట్టుగా మీ ఇంట్లో ఒకడిగా ఉంటా,మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని ప్రభుత్వ విప్, వేములావాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని గంబీర్ పూర్, బొమ్మెన గ్రామాల్లో కృతజ్ఞత భావ ర్యాలీ లో పాల్గొని మాట్లాడారు.నా విజయానికి మండల ప్రజల తో పాటు గంబీర్ పూర్, బొమ్మెన గ్రామ ప్రజలు ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించి గెలిపించినందుకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మీరు ఓటు వేసి నన్ను గెలిపిస్తే ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ విప్ ఇచ్చి మరో మెట్టు ఎక్కించారని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ పడి లక్షల వరకు అమలు చేశామని గుర్తు చేశారు. త్వరలో రూ 500 వందలకు సిలెండర్,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అమలుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సన్నాహాలు చేస్తున్నారనీ తెలిపారు. కథలాపూర్ , మేడిపల్లి మండలాల ప్రజల చిరకాల కోరిక కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు, కొచ్చేరువు, తాండ్రీయాల- గంబీర్ పూర్ బ్రిడ్జి పనులతో పాటు మిగిత పెండింగ్ పనులను దశల వారిగా పూర్తి చేయిస్తామని తెలిపారు.అంతకుముందు మొదటి సారిగా వచ్చిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యుడు తోట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అజీమ్, కథలాపూర్,భీమారం, మేడిపల్లి మండలాల అధ్యక్షులు కాయిథి నాగరాజు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేశ్ రెడ్డి, చెదలు సత్యనారాయణ, వెగ్యారపు శ్రీహరి, పులి హరి ప్రసాద్, గోపిడి ధనంజయ రెడ్డి, కల్లేడ గంగాధర్, వెలిచాల సత్యనారాయణ, బైర మల్లేశం, యాగండ్ల రమేశ్ గౌడ్, న్యావనంది శేకర్, కట్ట శంకర్, లోక నర్సారెడ్డి, సర్పంచులు పోతు సిందు - శేఖర్, పిడుగు లావణ్య - తిరుపతి రెడ్డి, అల్లూరి దెవరెడ్డి,తుకారాం, వర్ధినేని లింగా రావ్,పబ్బ శ్రీనివాస్ ఉన్నారు.

# గోదాదేవి ప్రతిరూపమే గొబ్బెమ్మలు..!!

## - సంక్రాంతిలో మన సాంప్రదాయం - కోరిన కోరికలు తీర్చే గొబ్బెమ్మ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

సంక్రాంతి అంటే కేవలం పండుగ మాత్రమే కాకుండా దాని వెనుక అనేక విశేషాలు దాగి ఉన్నాయి. సంక్రాంతికి గొబ్బెమ్మలు పెట్టి యువతులు ఆడిపాడతారు. అలా ఎందుకు చేస్తారో దాని ప్రాముఖ్యత ఏమిటో ఇప్పుడు చూద్దాం. గొబ్బెమ్మలు, గోపెమ్మలు, గొబ్బి అనే సంస్కృత పదం నుంచి వచ్చింది. ఈ గొబ్బెమ్మలను నమస్కార దేవతకి, గోదాదేవికి ప్రతిరూపంగా భావిస్తారు. వీటిని అవుపేడతో చేస్తారు. వీటిని పెళ్ళికాని అమ్మాయిలు తెల్లవారు జామున లేచి తల స్నానం అచరించి ఇంటి ముందు వాకిట్లో రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్యలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మను పెట్టి దానికి పసుపు, కుంకుమ రాసి పెడతారు. ముగ్గకి మధ్యలో పెద్దగా ఒక గొబ్బెమ్మను పెడతారు. దానిని తల్లి గొబ్బెమ్మ అని దాని చుట్టూ చిన్నగా కొన్ని పెడతారు. వాటిని పిల్ల గొబ్బమ్మలు అంటారు. అలా పెట్టిన తర్వాత అమ్మాయిలు అంతా కలిసి వాటి చుట్టూ తిరుగుతూ ఆనందాన్ని గడుపుతారు.

**గోదాదేవికి ప్రతిరూపమే గొబ్బెమ్మ.**

ఆవులమ్మా, గోవులమ్మా రమణమల్లియ గొబ్బియల్లో ఏ మేత మేసినావే రమణమల్లియ గొబ్బియల్లో కొండ మేత మేసినావే రమణమల్లియ గొబ్బియల్లో సుబ్బి గొబ్బెమ్మ శుభములు ఇయ్యవే అంటూ గొబ్బిపాటలు పాడుతూ ఆనందంగా ఆడిపాడతారు. అలా ఆడిపాడినప్పుడు వారు కృష్ణుని మీద అత్యంత ఇష్టం. కలిగిన గోపికలుగా అంటే కృష్ణ భక్తురాలను దర్శించాలన్నదే దాని ఉద్దేశ్యం.అలా ఆడి పాడి గొబ్బెమ్మలను వేడుకుంటారు.



**ఆవు పేడతోనే గొబ్బెమ్మలు.**

ఆవును గౌరీమాతగా కొలిచే సాంప్రదాయం మనది. అందుకే ఆవు పేడను ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఆవు పేడలో క్రిమికీటకాలను నాశనం చేసే ప్రకృతికి మేలుచేసే గుణాలు ఎన్నో ఉన్నాయి. ముగ్గులో సున్నపు ఘాటు వాసన క్రిమి నిరోధకంగా పనిచేస్తుంది. అలాగే గొబ్బెమ్మలు, గోపికలు వాటి మీద చేర్చే పువ్వులు, వాటికి పూసిన పసుపు, కుంకుమలు సౌభాగ్యాన్ని సూచిస్తాయి. మధ్యలో పెట్టే పెద్ద గొబ్బెమ్మను గోదాదేవిగా భావిస్తారు. గొబ్బెమ్మలను పెళ్ళికాని అమ్మాయిలు తయారు చేయాలి. అంటారు. అలా చేస్తే త్వరగా పెళ్ళి అవుతుందని, మంచి భర్త వస్తాడని నమ్మకం గొబ్బెమ్మలుగా పెట్టిన పేడను పిడకలుగా చేసి కనుమ రోజున పాయసం వండటానికి ఉపయోగిస్తారు. లేదంటే సంక్రాంతి తర్వాత వచ్చే రథసప్తమికి ప్రసాదం చేయడానికి ఆ పిడకలు పొయ్యిలోకి ఉపయోగిస్తారు. ఇంటి వాకిట్లో గొబ్బెమ్మలు పెట్టి అమ్మాయిలు ఆడిపాడుతుంటే ఆ ఇంటి ముంగిట్లో విరిసిన ఆనందం అంతా ఇంతా కాదండి. పెళ్ళి అవుతుంది, మంచి భర్త వస్తాడు అనేది ఎలా ఉన్నా, ఇలాంటి వాటిని ఆచరించినప్పుడు కలిగే ఆనందం జీవితం మొత్తం గుర్తుంటుంది.



**సంస్కృతి వైభవాన్ని చాటే సంక్రాంతి పండుగ.**

ఉదయాన్నే గొబ్బెమ్మలను ముగ్గులలో ఉంచి వాటిపై గుమ్మడి, తీరొక్క పూలతో అలంకారన చేసి చిత్రాలు పల్లె అందాలను ద్విగుణీకృతం చేస్తాయి. గొబ్బెమ్మల పూజ అనేది మన తెలుగు సంప్రదాయం. గొబ్బెమ్మల వెనుక ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఏమిటో తెలుసుకుందాం. సంక్రాంతి పండుగ మన సంస్కృతి వైభవాన్ని చాటి చెబుతుంది. ఇంటి ముందు రంగవల్లులు, హారిదాసులు, డూడూ బసవన్నలు, ముంగిట గొబ్బెమ్మలు వంటి సాంప్రదాయ వేడుకలు దర్శనం మిస్తాయి. వీటిలో గొబ్బెమ్మలు మన అచ్చతెలుగు సంప్రదాయానికి అద్దం పడతాయి. ఇంటి ముందు ఆడపిల్లలు అందరూ గొబ్బెమ్మల పూజ చేస్తూ గొబ్బిపాటలు పాడుతూ ఆడుతూ ఉంటే సంక్రాంతి సందడికి అంతకంటే నిదర్శనం ఏముంటుందనిపిస్తుంది.

## రాజన్న ఆలయంలో మంత్రి పొన్నం పూజలు

**సూర్య వేములవాడ**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వ ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వారికి అధికా రులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడె మొక్కులు చెల్లించుకున్నారు. వారికి ఈఓ కృష్ణ ప్రసాద్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు.

## భోగ భాగ్యాలను అందించేది భోగి పండుగ

### - ఎమ్మెల్యే విజయ రమణారావు

### - గాంధీనగర్ లో ఘనంగా భోగి సంబరాలు

**సూర్య - సుల్తానాబాద్**



సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, భోగ భాగ్యాలు అందించే భోగి పండుగ ప్రజలందరి జీవితాలలో సంతోషాలు నింపాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆకాంక్షించారు. ఆదివారం భోగి పండుగ పురస్కరించుకుని సుల్తానాబాద్ పట్టణంలోని పదో వార్డు గాంధీనగర్ లో కౌన్సిలర్ ఆనుమల అరుణ బాబురావు, ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ రమణారావు భోగి మంటలను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలతో గాంధీనగర్ లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారులు భోగి మంటలో చుట్టూ ఉత్సాహంగా నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ భోగ భాగ్యాల భోగి పండగ ప్రతి ఇంటా సంతోషాన్ని కల్పించాలని అన్నారు. ప్రజల కష్టాలు భోగి మంటల్లో మటుమాయం కావాలని, రైతులకు పంట చేతికి వచ్చిన వేళ భోగి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజక వర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, వేగోలం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, డి. రాజయ్య, రాఫీక్, మేడి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ సామల హరిక్రిష్ణ, మీ నేస్తం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సామల రాజేంద్రప్రసాద్, గోరె మియా, మేడి శ్రీధర్, సముద్రాల విష్ణు లతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పతంగులకు చైనా మాంజా వాడడం నిషేదం

### -రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

**సూర్య-గోదావరిఖని:**



పతంగులు ఎగురేసేటప్పుడు ఉపయోగించే చైనా మాంజా మెడకు చుట్టుకుని పలువురు మృత్యువాత పడడం పట్ల ఒక్కసారిగా అధికార యంత్రాంగం ప్రభుత్వం కాగా, చైనా మాంజా ఉపయోగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామంటూ రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇక్కడి కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై పూర్తిగా నిషేధం విధించడం జరిగిందని, ఎవరైనా చైనా మాంజా అమ్మినా, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగినా అందుకు కారణమైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు ప్రమాదానికి గురై ప్రమాదాలు కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదాలకు గురవుతున్నారని, ఈ నేపథ్యంలో చైనా మాంజా వాడడాన్ని నిషేధించడం జరిగిందని, చైనా మాంజా పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధించడం, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం చైనా మాంజాను అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే అని చెప్పారు. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా ను కూడా న్యాయస్థానం విధించే అవకాశాలు ఉన్నాయని సిపి హెచ్చరించారు.

## భోగి మంటలు వెలిగించిన ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాకూర్

### - ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం లోగిళ్లలో భోగి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం వేకువజాము నుంచే భోగి మంటలు వేసి, బంధుమిత్రులతో కలిసి ప్రజలు సందడి చేయడం కనిపించింది. చిన్నారులకు భోగి పళ్లు పోసి సంప్రదాయ బద్ధంగా వేడుకలు జరుపుకొని రంగవల్లులతో వాకిళ్లను సుందరంగా తీర్చిదిద్దారు. ఘుమఘుమలాడే పిండి వంటలు ఆరగిస్తూ, చిన్నాపెద్దా అంతా ఒకే చోట చేరి పండగ పరమార్థాన్ని చాటి చెప్పారు. ఇందులో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ తో కలిసి పట్టణంలో జరిగిన భోగి వేడుకల్లో పాల్గొనగా, భోగి మంటలను ఆమె వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లువిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుడి కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది కావాలని, సంక్షేమం, అభివృద్ధి తో రామగుండం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలలని కోరుకున్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగల ను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని రాజ్ ఠాకూర్ మనసారా ఆకాంక్షించారు. ఇంకా





ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అనంతరం విద్యుత్ ఘాతానికి గురై దుర్మరణం చెందిన పారిశుద్ధ్య కార్మికుడు సందీప్ కుమార్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రూ.5 లక్షల చెక్కను అందజేశారు. తదుపరి పట్టణంలోని గంగానగర్ లో రంగనాయక స్వామి దేవాలయంలో జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆహ్వాన మేరకు శ్రీ గోదారంగ నాయక ధనుర్మాస కల్యాణ మహోత్సవంలో కూడా ఎమ్మెల్యే సతీసమేతంగా పాల్గొన్నారు.

# అయోధ్యకు సైకిల్ యాత్రకు బయలు దేరిన రాయికల్ యువకులు

**సూర్య, రాయికల్**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణమునకు చెందిన గుండేటి మాధవ్,నల్లూరి వరుణ్ అనే ఇద్దరు యువకులు రాయికల్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయోధ్య వరకు సైకిల్ యాత్రకు బయలు దేరారు.వీరికి చిన్నప్పటినుండే వీరికి శ్రీరాముడంటే అపరిమితమైన భక్తి వుండడంతో అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణమై ఈనెల-22 శ్రీరామచంద్ర ప్రభువు విగ్రహ రూపంలో ప్రాణప్రతిష్ఠ కానుండడంతో 500 వందలాది సంవత్సరాల హిందువుల పోరాటం ఫలితం సాకారమవుచున్న సందర్భంలో రామమందిరం నిర్మణమైతే రాయికల్ నుండి సైకిల్ యాత్ర నిర్వహిస్తామని మొక్కుకున్న నేపథ్యంలో ఆదివారం రాయికల్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి



సైకిల్ యాత్రకు ఈ యువకులు బయలు దేరారు.ఈ యాత్ర సుమారుగా పదకొండు వందల యాభై కిలోమీటర్ల వరకు వుంటుందని అన్నారు.ఇట్టి రామ భక్తులకు కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి,రాకేష్ నాయక్, శ్రీరామ తీర్థ క్షేత్ర సమితి బాధ్యులు తురగ రాజరెడ్డి, కాయితి గంగాధర్, వేల్పుల స్వామి యాదవ్, దొంగ జితేందర్ రెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్ జీ, బోడుగం మోహన్ రెడ్డి, గాజెంగి అశోక్, కుర్మా మల్లారెడ్డి తోపారపు రవీందర్, గన్నవరం గంగాధర్, వాసం జలంధర్, మామిడాల లక్ష్మీనారాయణ, శ్రీగద్దె సుమన్ శ్రీరాముని భగవాధ్వజాన్ని ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా కరసేవకులు, తీర్థ క్షేత్ర సమితి వారు డాక్టర్ తురగ రాజరెడ్డి మాట్లాడుతూ అయోధ్య వరకు సైకిల్ యాత్ర నిర్వహించడం రాయికల్ కే ఘర్వకారణమని, యువకుల ధైర్యసాహసాలు అభినందనీయని అన్నారు. 1990, 1992 లో కరసేవకు పోయిన వారి అనుభూతులను నెమరువేసుకున్నారు. జై శ్రీరామ్ నినాదాలతో యువకకులను సాగనంపుతూ క్షేమంగా పోయి లాభంగా రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు, తీర్థ క్షేత్ర సమితి బాధ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతర భక్తుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు

## - డిఎం శ్రీకాంత్

**సూర్య, హుజురాబాద్**

కొత్తకొండ వీరభద్రస్వామి జాతర కు వెళ్లే భక్తుల సదుపాయం కోసం హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేకంగా బస్ సర్వీసులు నడిపిస్తున్నట్లు హుజురాబాద్ బస్ డిపో మేనేజర్ సామల శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం హుజురాబాద్ బస్టాండ్ లో ఆయన కొత్తకొండ జాతర కోసం వెళ్లే బస్సు సర్వీసులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తకొండ జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేదుకు 20 సర్వీసులను హుజురాబాద్ బస్టాండ్ నుండి రోజుకు 100 ట్రిప్పుల వరకు నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణి కులు ప్రైవేటు వాహనాల్లో వెళ్ళనవసరం లేకుండా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ వద్ద ప్రత్యేక కౌంటర్లను, సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు, ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసేందుకు వారు పని చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఐ 2 విబిఆర్ రెడ్డి, కంట్రోలర్ జిఎస్ రెడ్డి, సంతోష్, భూసారపు తిరుపతి, పలువురు కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు పట్టణంలోని వైశ్య భవన్లో  ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన సాంప్రదాయాలతో జరుపుకుంటారని, సంక్రాంతి పండుగకు ఓ ప్రత్యేక విశిష్టత ఉందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జరుపుకునే 6 పండగలలో మకర సంక్రాంతి కూడా ఒకటన్నారు. ప్రకృతిని అనుసరించి జరుపుకునే పండుగ సంక్రాంతి అని , సూర్యుడు ప్రతినెల ఒక్కొక్క రాశిలోకి ప్రవేశిస్తాడు ఈ మాసంలో మకర రాశిలోకి ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రాంతి అనే పేరు వచ్చిందని తెలిపారు. సంక్రాంతి  నుండి రాత్రికాలం తగ్గి పగటి కాలం పెరుగుతుందన్నారు. అజ్ఞానం నుండి జ్ఞానం వైపు సమాజం పయనిస్తుందని భావించాలన్నారు .భీష్మ పితామహుడు ఉత్తరాయణ కాలం వరకు వీక్షించి ఇచ్చాపూర్వక మరణం పొందడం జరుగుతుందని, . అందుకే ఈ కాలాన్ని పుణ్యకాలం అంటారని తెలిపారు. ముఖ్యంగా ఇది రైతుల పండగ, ఈ రోజున నువ్వులు బెల్లముతో కలిపిన ప్రసాదాన్ని స్వీకరిస్తారని, బెల్లం నుండి నువ్వులను ఏ విధంగా నైతే విడదీయలేమో సమాజములో ఉండే మనుషులందరూ కూడా కుల,ధనిక, పేద బేధాలను వదిలిపెట్టి సామాజిక సమరసత తో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రియా మిల్క్ ప్రొడక్ట్స్ ఎం.డి ఏన్ .రామ్మోహన్ రావు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి, సి ఏ నిరంజనా చారి, ఎలగందుల సత్యనారాయణ , బూర్ల దక్షిణామూర్తి , సందీప్ జి, గీకురి శ్రీనివాస్ జి , తడగొప్పుల శంకరయ్య జి , తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

**సూర్య, వీణవంక**

వీణవంక మండల ప్రజలకు ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతిరెడ్డి భోగీ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ భోగి, సంక్రాంతి వెలుగు మిమ్మల్ని ఉజ్వల భవిష్యత్ వైపు నడిపిస్తుందని భగవంతుడిగని ప్రార్థిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే మండల ప్రజలు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

# అనుమతులు లేని బెల్ట్ షాప్ నడుపుతున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య, వీణవంక**

అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం..... వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పంజాల కుమార స్వామి గౌడ్ గ్రామంలో అక్రమంగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టు షాపు నడుపుతూ ప్రజలకు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నడనే ఖచ్చితమైన సమాచారం రాగా, వెంటనే పోలీసులు అతని షాపు ను తనిఖీ చేయగా రూపాయలు 5300 విలువ గల బ్రాందీ, విస్కీ, బీర్లు లభించాయి. దొరికిన మద్యంతో పాటు పంజాల కుమార స్వామి ని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ బి. వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ఎవరు కూడా ఎలాంటి బెల్టు షాపులు నడుపరాదని, ఎవరైనా బెల్టు షాపులు నిర్వహించినట్లు అయితే చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకోబడునని, చట్టాన్ని ఎవరు ఉల్లంగించిన  ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు..

**సూర్య చిగురు మామిడి..**

మండలంలోని నవాబుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2005-2006పదవ తరగతి పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలను నిర్వహించారు. రంగవల్లులు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని,సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అతిథులు తెలిపారు. కీర్తిశేషులు మాజీ ఎంపీటీసీ సభ్యులు కూతురు శ్రీనివాస్ రెడ్డి వారి పదవి కాలంలో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించారని,ఆయన చేసిన సేవలు మరువ లేనివని పలువురు పేర్కొన్నారు. కూతురు శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని కోరారు. ఈ ముగ్గుల పోటీల్లో దాదాపు 50మంది మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొని, రంగురంగుల ముగ్గులు వేసి ఆలోచింపజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 5వేలు, ద్వితీయ బహుమతిగా 3వేలు, తృతీయ బహుమతిగా ఒక్క వెయ్యి రూపాయలను అందజేశారు. గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించడంతో పెద్ద ఎత్తున పండుగ వాతావరణం నెలకొంది.గెలుపొందిన వారికి బహుమతులను 15వేలు శ్రీనివాస్ రెడ్డి కుమారులు, మాజీ సర్పంచ్ కీర్తిశేషులు కాంతాల నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 5వేలు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో ఎంపిటిసి సభ్యురాలు మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎనగందుల రాజయ్య, వార్డు సభ్యుడు మాడ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి కుమారులు సంపత్ రెడ్డి,



జలపతి రెడ్డి,శ్రీపతి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,గ్రామస్తులు హనుమాన్ల సత్యనారాయణ, 2005-06 బ్యాచ్ ఆర్గనైజర్లు గుళ్ల ప్రసాద్,గుళ్ల వెంకటేష్, గుళ్ల సంపత్,దామా పండరి,కడారి తిరుపతి, కేతిరెడ్డి రాఘవ రెడ్డి, ఎంద్రా శ్రీనివాస్, దుర్గం కృష్ణమూర్తి, కంది స్వామి,వరుకోలు రవి, వెంక టేష్, బుర్ర మల్లేష్, గుళ్ల నాగరాజు, పిల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీగోదాదేవి రంగనాథుల కళ్యాణం

**సూర్య పెద్దపల్లి**

పెద్దపల్లి పట్టణంలోని రామాలయం, గోదారంగ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఆదివారం అత్యంత వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో ప్రవత్తులతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక వేదికపై వేదమంత్రోత్సవాల మధ్య వేద పండితులు ఆలయ అర్చకులు కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామారావు  పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కనికరం లేని కొడుకులకు కౌన్సెలింగ్

**సూర్య జగిత్యాల**

కన్న తల్లి, దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు, కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్  చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులుచేసుకోవడానికి  సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. గత గురువారం ఆ కొడుకులు అసోసియేషన్ కార్యాలయంకు వచ్చి అస్సోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడారు. తమకు ఆదివారం వీలవుతుందని ఆ కొడుకులు చెప్పడంతో ఆదివారం పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ చేశారు.తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట  మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని ,తల్లిదండ్రుల పేరిట ఉన్న ఆస్తులపై వారి పోషణ తదితర సౌకర్యాల కోసం రివర్స్ మార్టిగేజ్ ద్వారా బ్యాంక్ నుంచి జీవితాంతం వడ్డీ లేకుండా రుణ సౌకర్యం ఉందని వివరించారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 కింద కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన సింగరి నర్సమ్మను ఆమె ఇద్దరు కుమారులు పోషించడం లేదని, పెద్ద కోడలు, చిన్న కోడలు వేధింపులకి గురి చేస్తున్నారని ,కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన తల్లిదండ్రులు గరిమల్ల రాజన్న, అనసూయలను  జగిత్యాలలోనే వ్యాపారం చేసుకుంటున్న ఇద్దరు కుమారులు పోషించడం లేదని, జగిత్యాల జిల్లా కేంద్రంలో తన తండ్రి మెడికల్  ఇన్ వాలిడేషన్ పై ఉద్యోగం పొంది జగిత్యాల లో ఒక ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేస్తూ ఆ తండ్రిని,తల్లిని పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆ తల్లిదండ్రులు ఆశ్రయించడంతో జిల్లా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వి.ప్రకాశ్ ,పి.ఆశోక్ రావు, కాన్సిలియేషన్ అధికారి పి.హన్మంత రెడ్డి, పట్టణ ఆద్యక్షుడు పి.సతీశ్ రాజ్, ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు స్పందించారు. తమ తల్లిదండ్రులను పోషిస్తామని, వారికి వైద్య సౌకర్యాలు కల్పిస్తామని లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్  చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారని జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ కౌన్సెలింగ్‌లో కాన్సిలియేషన్ అధికారి పి.హన్మంత రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, సతీశ్ రాజ్,కొయ్యడ సత్యనారాయణ, బోబ్బాటి కరుణ, విజయలక్ష్మి, కొడుకులు, కొడళ్లు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.